ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.15.02.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు రాంచీ లోని బిర్లా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ **BIT Mesra** ప్లాటినం జూబ్లి వేడుకల్లో పాల్గొంటారు.
2. కొత్త ఆదాయపు పన్ను బిల్లును పరిశీలించేందుకు 31 సభ్యులతో కూడిన కమిటీని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఏర్పాటు చేశారు.
3. దేశంలో చేపల ఉత్పత్తి గత పదేళ్లలో రెట్టింపు అయిందని కేంద్ర మత్స్య మంత్రిత్వ శాఖ తెలిపింది.
4. ప్రయాగ్‌రాజ్ జిల్లాలోని మేజా రోడ్ క్రాసింగ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 10 మంది మృతి చెందగా, 19 మంది గాయపడ్డారు.

-------------------------------

**President Draupadi Murmu**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు రాంచీ లోని Birla Institute of Technology BIT Mesra ప్లాటినం జూబ్లి వేడుకల్లో పాల్గొంటారు. ఆరు నెలల పాటు జరిగే ఈ ఇంజనీరింగ్ విద్యా సంస్థ వేడుకలు ఈ ఉదయం రాష్ట్రపతి ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది జులై 15వ తేదీ వరకు ఈ వేడుకలు కొనసాగుతాయి. ఈ వేడుకల్లో అనేక మంది పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

పాల్గొంటారు. బీఐటీ మెస్రా 70వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటోంది. కాగా రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన నిమిత్తం నిన్న రాంచీకి చేరుకున్నారు.

**NSD**

-----------------------

## Lok Sabha Speaker Om Birla

కొత్త ఆదాయపు పన్ను బిల్లును పరిశీలించేందుకు 31 సభ్యులతో కూడిన కమిటీని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఏర్పాటు చేశారు. బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో మొదటి రోజున ఈ కమిటీ నివేదికను సమర్పించనుంది. కాగా ఆదాయపు పన్నుకు సంబంధించిన చట్టాన్ని సవరించే లక్ష్యంతో ఆదాయపు పన్ను బిల్లు 2025ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గత గురువారం లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ బిల్లుకు సంబంధించిన ముసాయిదా చట్టాన్ని కమిటీకి అందజేయాలని నిర్మలా సీతారామన్ లోక్ సభ స్పీకర్ ను కోరారు.

**NSD**

-----------------------

## PARIKSHA PE CHARCHA - 5TH EPISODE

నిజమైన పురోగతి కేవలం విద్యా నైపుణ్యం నుండి మాత్రమే కాకుండా అంతర్గత వృద్ధితో కూడా సాధ్యపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. స్వీయ-అవగాహన, బుద్ధిపూర్వకంగా నడుచుకోవడం ద్వారా, విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోగలుగుతారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు మిరాకిల్ అనే అంశంపై పరీక్షా పే చర్చ 2025 5వ ఎపిసోడ్ అవగాహన కల్పించనుంది. ఈ

సందర్భంగా ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు సద్గురు విద్యార్థులకు పరీక్షల్లో రాణించేందుకు  కీలక సూచనలు అందజేశారు. విద్య అనేది పరీక్షల గురించి మాత్రమే కాదని, క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొని పరిష్కరించేందుకు జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

**NSD**

------------------------

## FISH PRODUCTION

దేశంలో చేపల ఉత్పత్తి గత పదేళ్లలో రెట్టింపు అయింది. 2013-14లో చేపల ఉత్పత్తి నుండి 95 లక్షల టన్నుల 2023-24 సంవత్సరంలో 184 లక్షల టన్నులకు పెరిగిందని కేంద్ర మత్స్య మంత్రిత్వశాఖ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా చేపల ఉత్పత్తిలో 8 శాతం వాటాతో, భారత్ చేపల ఉత్పత్తిలో రెండవ అతిపెద్ద దేశంగా నిలిచిందని పేర్కొంది. గత రెండు దశాబ్దాలుగా భారతీయ మత్స్య రంగం గణనీయమైన పురోగతి సాధించిందని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కాగా 2025-26 కేంద్ర బడ్జెట్ లో మత్స్య రంగానికి 2 వేల 703 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు.

**NSD**

------------------------

## REV. JAISHANKAR-MUNICH

జర్మనీలో గత రాత్రి జరిగిన మునిచ్ భద్రతా సదస్సు సందర్భంగా విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహాతో సమావేశమయ్యారు. ఉక్రెయిన్ వివాదం పరిష్కారానికి చేస్తున్న ప్రయత్నాలపై వారు ఇరువురు చర్చించారు. భారత్, ఉక్రెయిన్ ద్వైపాక్షిక

సహకారాన్ని మరింత మెరుగుపరచడంపై కూడా వారు చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ జైశంకర్ జర్మనీ రక్షణ శాఖ మంత్రి బోరిస్ పిస్టోరియస్ తో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సహకారం ఉక్రెయిన్ అభివృద్ధిపై వారు చర్చలు జరిపారు. జర్మనీలోని బవేరియా రాష్ట్ర అధ్యక్షుడు మార్కస్ సోడర్ తో కూడా విదేశాంగ మంత్రి సమావేశమయ్యారు. భారత్, జర్మనీ దేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక సహకారం పై వారు చర్చించారు. కాగా 61వ మునిచ్ భద్రతా సదస్సు ఎంఎస్ఈ నిన్న జర్మనీలోని మునిచ్ లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్యానల్ చర్చలో మాట్లాడుతూ ఆయన భారత ఎన్నికలలో, అర్హత కలిగిన ఓటర్లలో దాదాపు మూడింట రెండు వంతుల మంది ఓటు వేస్తారని ఆయన అన్నారు. జాతీయ ఎన్నికలలో, దాదాపు 900 మిలియన్ల మంది ఓటర్లు ఉండగా, దాదాపు 700 మిలియన్ల మంది ఓటు వేశారని, ఓట్లు ఒకే రోజులో లెక్కించబడతాయని జైశంకర్ వివరించారు.

**------------బైట్ జైశంకర్-------------**

**NSD**

-----------------------

## VP CONVOCATION-JAMMU

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈరోజు జమ్మూలో ఒకరోజు పర్యటన చేపడతారు. ఈ పర్యటనలో భాగంగా ఉప రాష్ట్రపతి కాట్రాలోని శ్రీ మాతా వైష్ణో దేవి విశ్వవిద్యాలయం 10వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. రియాసి జిల్లాలోని త్రికుట కొండలపై ఉన్న మాతా వైష్ణో దేవి ఆలయం, భైరోంజీ ఆలయంలో కూడా ఉపరాష్ట్రపతి పూజలు చేస్తారని ఆకాశవాణి జమ్మూ ప్రతినిధి

తెలియజేస్తున్నారు.

**NSD**

------------------------

**PRAYAGRAJ-ACCIDENT**

ప్రయాగ్‌రాజ్ జిల్లాలోని మేజా రోడ్ క్రాసింగ్ సమీపంలో నిన్న రాత్రి ప్రయాణికులతో వెళ్తున్న SUV వాహనం వేగంగా వస్తున్న బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మందిమృతి చెందగా, 19 మంది గాయపడ్డారు. ప్రయాగ్‌రాజ్ పోలీస్ కమిషనర్ తరుణ్ గబా మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ లోని కోర్బా చెందిన కొంత మంది SUV వాహనంలో పవిత్ర స్నానాలకు  ప్రయాగ్ రాజ్ కు వెళ్తుండగా, ప్రయాగ్ రాజ్ నుండి వారణాసికి వెళ్తున్న బస్సును డీకొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు రాష్ట్రపతి ముర్ము సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ముఖ్యమంత్రి జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

**NSD**

------------------------

**GABBARD-MODI**

అమెరికాకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని స్వాగతించడం గర్వంగా భావిస్తున్నానని అమెరికా జాతీయ ఇంటలిజెన్స్ డైరెక్టర్ తులసి గాబర్డ్ అన్నారు.

ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు తాను ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. వాషింగ్టన్ డీసీలో ఇటీవల జరిగిన సమావేశం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్ పై తులసి గాబర్డ్ ఈ మేరకు స్పందించారు. కాగా ప్రధానమంత్రి అమెరికా పర్యటనలో భాగంగా నూతనంగా నియమితులైన గాబర్డ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్, అమెరికా దేశాల మధ్య స్నేహపూర్వక అంశాలపై వారు చర్చించారు.

**NSD**

------------------------

**FOREX RESERVES**

భారతదేశ విదేశీ మారక నిల్వలు 7.65 బిలియన్ డాలర్లకు పైగా పెరిగి 638.26 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. కాగా నిల్వల్లో వరుసగా మూడోసారి వృద్ధిని సూచిస్తోంది. నిల్వల్లో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు గత వారంలో 6.42 బిలియన్ డాలర్లకు పైగా పెరిగి 544.10 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అదనంగా బంగారు నిల్వలు 1.3 బిలియన్ డాలర్లకు పైగా పెరిగి మొత్తం 72.20 బిలియన్ డాలర్లకు పైగా చేరుకున్నాయి. ఇదిలా ఉండగా స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 11 మిలియన్ డాలర్లు తగ్గి 17.87 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది.

**NSD**

-----------------------

**సేవాలాల్:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆధికారికంగా నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా, హైదరాబాద్ లోని బంజారా భవన్ లో సంత్ సేవాలాల్ మహరాజ్ కు ఘనంగా నివాళి అర్పించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అనసూయా సీతక్క హాజరయిన ఈ ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో గిరిజనులు హాజరయ్యారు. బంజారా గిరిజనులు ఆరాధ్య దైవంగా భావించే సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలను సిద్ధాంతాలనూ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.
సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు.  నిజాం అణచివేత విధానాలపై  అణగారిన వర్గాల హక్కులకోసం నిర్భయంగా పోరాటంచేశారని ఒక సందేశంలో పేర్కొన్నారు.

**MSL**

---------------------

## MAHAKUMBH-RECORD GATHERING

ప్రపంచంలోనే 50 కోట్లకు పైగా ప్రజలు పవిత్ర స్నానాలు చేసిన తొలి కార్యక్రమంగా ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా చరిత్ర సృష్టించింది. త్రివేణి సంగమంలో ఇప్పటివరకు 50 కోట్ల 4 లక్షలకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు. అమెరికా, రష్యా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలలోని జనాభా కంటే మహాకుంభ్‌లో పవిత్ర స్నానాలు ఆచరించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం పేర్కొంది.

**NSD**

-----------------------

**SWATI:: AARTI MP-I 15.02.2025**
**VP CONVOCATION-JAMMU**

Vice President Jagdeep Dhankhar will be on a day-long visit to Jammu today. During the visit, Vice President will preside as Chief Guest at the 10th Convocation of Shri Mata Vaishno Devi University (SMVDU) in Katra. Akashvani Jammu Correspondent reports that the Vice President will also offer prayers at the Mata Vaishno Devi Temple and Bhaironji temple atop Trikuta Hills in Reasi district. <><><>

**N. GULSHAN RAINA,JAMMU , MAIL, 0646 HRS**

**SWATI MP-I 15.02.2025**

**REV. JAISHANKAR-MUNICH**

External Affairs Minister Dr S Jaishankar met his Ukrainian counterpart Andrii Sybiha on the sidelines of Munich Security Conference in Germany late last night. The two leaders discussed ongoing efforts towards resolution of the Ukraine conflict. They also spoke on further advancement of India-Ukraine bilateral cooperation.

Dr Jaishankar also met Defence Minister of Germany Boris Pistorius. Their talks revolved around bilateral cooperation and the Ukraine development.

The External Affairs Minister met Minister - President of Bavaria state of Germany Markus Söder in Munich. They discussed India-Germany economic and technology cooperation. Both also exchanged views about the international situation. Dr Jaishankar said, he is looking forward to welcome Mr Söder to India.

The 61st Munich Security Conference (MSC) began at Munich in Germany yesterday, bringing together policymakers and experts to discuss pressing global security challenges amid the accelerating rise of multipolarity and a complex geopolitical landscape.

The External Affairs Minister also participated in the Think Tank Ananta Aspen Session at MSC 2025. The theme of the session was Coming of Age: Evaluating Rising India’s Security Challenges. Dr Jaishankar shared India’s thinking on global engagement, regional strategy and key bilateral

partnerships.

In his first engagement at the Conference, Dr Jaishankar spoke during a panel discussion on the topic 'Live to Vote Another Day: Fortifying Democratic Resilience. Norway's Prime Minister Jonas Gahr Store, US Senator Elissa Slotkin and Warsaw Mayor Rafal Trzaskowsk were also present at the panel discussion.

External Affairs Minister expressed optimism over the direction of India's democracy. He highlighted India as a democracy that delivers. He spoke about how the elections are conducted in India and mentioned about recent elections in Delhi and parliamentary elections held last year. He differed with the prevailing political pessimism. He also spoke on foreign interference.

**(BYTE : JAISHANKAR)**

**<><>ANUPAM/0702**

**SWATI MP-I 15.02.2025**

**FOREX RESERVES**

India's foreign exchange reserves increased by over 7.65 billion dollars, reaching over 638.26 billion dollars in the week ending 7th of February. This marks the third consecutive week of growth in the reserves. During the last week, foreign currency assets, a major component of the reserves, rose by over 6.42 billion dollars to 544.10 billion dollars. Additionally, gold reserves increased by over 1.3 billion dollars, totaling more than 72.20 billion dollars. Meanwhile, Special Drawing Rights decreased by 11 million dollars, reaching over 17.87 billion dollars, according to the central bank's data. <><><>

**CB/AYUSHI/MM/0722 HRS**

**SWATI MP-II 15.02.2025**

**GABBARD-MODI**

US Director of National Intelligence Tulsi Gabbard has said, that it was an honour to welcome Prime Minister Narendra Modi to the United States and she looked forward to strengthening friendship between two countries. She was responding to a post shared by Prime Minister Modi on a social media platform regarding their meeting held in Washington DC

recently. The Prime Minister met newly-appointed Ms Gabbard during his recently concluded visit to the United States and discussed various aspect of India-US friendship. <><><>

**DEVABRATA/NET/0801**

**Lok Sabha Speaker Om Birla**

Lok Sabha Speaker Om Birla has constituted a 31-member Select Committee to examine the new Income Tax Bill. The panel will be headed by BJP MP Baijayant Panda and it will submit its report by the first day of the next session.

The Income-Tax Bill 2025 which aims at consolidating and amending the law relating to income tax was introduced in the Lok Sabha on Thursday. While introducing the Bill, Finance Minister Nirmala Sitharaman had urged the Lok Sabha Speaker to refer the draft law to a Select Committee of the House.

**<><><>**

**President Draupadi Murmu**

President Draupadi Murmu will grace the Platinum Jubilee celebrations of Birla Institute of Technology BIT Mesra in Ranchi today.

The six-month long celebrations of the engineering institution will begin from 11 am in the morning with the President’s address and continue till 15th of July this year. Several alumni, teachers and students will witness the functions. BIT Mesra is celebrating its 70th foundation year.

The President arrived on two-day visit to Ranchi yesterday.

**GAURAV** **DP-I**

**15.02.2025**

**PARIKSHA PE CHARCHA - 5TH EPISODE**

Prime Minister Narendra Modi believes that true progress comes not only from academic excellence but also from inner growth. He said, with self-awareness and mindfulness, young minds can develop clarity, resilience, and a strong sense of purpose. The 5th episode of Pariksha Pe Charcha 2025 enlightens students on the Miracle of Mind. Renowned spiritual leader, Sadhguru, shared insights on making learning playful and cultivating a balanced, vibrant mind. Sadhguru also shared powerful mindfulness techniques to boost focus and excel in exams. He said education is not only about examination and asked students to keep their intelligence in a dynamic mode.

(**Byte - Sadhguru)**

**<><>DIPENDRA/1036 HRS**

**SWATI MP-I 15.02.2025**

**REV. JAISHANKAR-MUNICH**

External Affairs Minister Dr S Jaishankar met his Ukrainian counterpart Andrii Sybiha on the sidelines of Munich Security Conference in Germany late last night. The two leaders discussed ongoing efforts towards resolution of the Ukraine conflict. They also spoke on further advancement of India-Ukraine bilateral cooperation.

Dr Jaishankar also met Defence Minister of Germany Boris Pistorius. Their talks revolved around bilateral cooperation and the Ukraine development.

The External Affairs Minister met Minister - President of Bavaria state of Germany Markus Söder in Munich. They discussed India-Germany economic and technology cooperation. Both also exchanged views about the international situation. Dr Jaishankar said, he is looking forward to welcome Mr Söder to India.

The 61st Munich Security Conference (MSC) began at Munich in Germany yesterday, bringing together policymakers and experts to discuss pressing global security challenges amid the accelerating rise of multipolarity and a complex geopolitical landscape.

The External Affairs Minister also participated in the Think Tank Ananta Aspen Session at MSC 2025. The theme of the session was Coming of Age: Evaluating Rising India's Security Challenges. Dr Jaishankar shared India's thinking on global engagement, regional strategy and key bilateral partnerships.

In his first engagement at the Conference, Dr Jaishankar spoke during a panel discussion on the topic 'Live to Vote Another Day: Fortifying Democratic Resilience. Norway's Prime Minister Jonas Gahr Store, US Senator Elissa Slotkin and Warsaw Mayor Rafal Trzaskowsk were also present at the panel discussion.

External Affairs Minister expressed optimism over the direction of India's democracy. He highlighted India as a democracy that delivers. He spoke about how the elections are conducted in India and mentioned about recent elections in Delhi and parliamentary elections held last year. He

differed with the prevailing political pessimism. He also spoke on foreign interference.

**(BYTE : JAISHANKAR) <><>ANUPAM/0702**

**GAURAV DP-I**
**15.02.2025**
**FISH PRODUCTION**

The fish production in the country has doubled in the last ten years. According to the Ministry of Fisheries, fish production has increased from 95 lakh tons in 2013-14 to over 184 lakh tonnes in 2023-24. The Ministry said that India is the second-largest fish-producing country, with around eight percent share in global fish production. It also said that over the past two decades, India's fisheries sector has witnessed significant growth and transformation. The Union Budget 2025-26 proposed the highest-ever total annual budgetary support of over two thousand 703 crore rupees for the fisheries sector.

**<><>DIPENDRA/1052 HRS**

**GAURAV : SAPNA DP-I**
**15.02.2025**
**PRAYAGRAJ-ACCIDENT**

At least 10 people died and 19 were injured when an SUV carrying passengers collided head-on with a speeding bus near Meja Road crossing in Prayagraj district late last night. The Police Commissioner of Prayagraj, Tarun Gaba, informed that a group of people were traveling towards Prayagraj from Korba (Chhattisgarh) in the SUV, while the bus carrying passengers was on its way to Varanasi from Prayagraj. President Droupadi Murmu has expressed grief over the loss of lives in the accident. In a social media post, President Murmu prayed for the speedy recovery of those injured. Uttar Pradesh Chief Minister Yogi Adityanath also offered condolences to the bereaved families. Mr. Yogi has also wished a speedy recovery for those who were injured. The Chief Minister has directed the district administration to provide proper treatment to the injured.

**<><>OM AWASTHI/LUCKNOW/MAIL/1122 HRS**